రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 21, 2014

# సుస్థిరత్వం, అరాచకత్వాల మధ్య పోలిక

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

గత వారం రోజుల్లో చాలా నేర్చుకొన్నాను. భారత దేశ ప్రగతిపై ముగ్గురు విభిన్న నాయకుల ఆలోచనాశైలిని నేను క్షుణ్ణంగా అనుసరించాను.

ఎ.ఐ.సి.సి. ని ఉద్దేశించి రాహుల్ గాంధి మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తల విశ్వాసాన్ని పెంచాలని ఆశించారు. వారికి దిక్కుతోచడం లేదని అనిపించింది. ఆ పార్టీ తమ ప్రధాన మంత్రిత్వ అభ్యర్థిని ప్రకటించరాదని ఈ సందర్భంలో నిర్ణయించడం దానికి మనోస్థైర్యం రూపంలో నష్టం కలిగించింది. అతని ప్రసంగం దుడుసుగా ఉన్నప్పటికీ, దానిలో వివరాలు లోపించాయి.

బీజేపి జాతీయ మండలిని ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ నరేంద్ర మోడీ గారు మహోన్నతంగా ప్రసంగించారు. దానిని రాజకీయంగా వాడుకోక పోయినప్పటికీ, ఆ సందర్భాన్ని భారత దేశం భవిష్యత్తుపై తనకు ఉన్న పటిష్టమైన దృక్పదాన్ని ప్రవేశ పెట్టారు. ఆయన ప్రసంగం ఒక ప్రధాన మంత్రి తరహాలో ఉన్నది. సంయుక్త పాలనా విధానాలకు పెద్ద పీట వేస్తూ, ఆయన నూతన, శక్తివంతమైన భారత దేశానికి తన దృక్పదాన్ని ప్రకటించారు. వ్యవసాయ రంగం నుండి విద్య, ఆరోగ్య రంగాల వరకు అతనికి చాలా దృఢమైన ఆలోచనలు ఉన్నాయి. ఐ.ఐ.టి., ఐ.ఐ.ఎం., ఎ.ఐ.ఐ.ఎం.ఎస్. లాంటి సంస్థలు ప్రతి రాష్ట్రంలోనూ ఉండాలని అన్నారు. ప్రతి కుటుంబం మౌలిక సదుపాయాలకు నోచుకోవాలి. దేశ రహదారుల గోల్డన్ క్వాడ్రిలేటరల్ ను పెంచి డయమండ్ క్వాడ్రిలేటరల్ ను అభివృద్ధి చేయాలి, పరిశ్రమల ప్రాంగణాలను, బుల్లెట్ రైళ్ళను కలిగిన అత్యాధునిక నగరాలు 100 ఉంటే మన దేశ ముఖకవలికలే మారిపోతాయని ఆయన అన్నారు. మన ఆర్థిక వనరుల్లో మొదటి దావా పేద, బిక్కి వారిది. ఈ ప్రసంగం 2014 దండయాత్రలో బీజేపికి, నరేంద్ర మోడీ గారి ప్రచారాలకు ముఖ్యమైన చివరి మైలురాయి.

మూడవది, ఎ.ఎ.పి. యొక్క రాజకీయాలు. ఈ పార్టీ సాంప్రదాయాక రాజకీయాలకు వ్యతిరేక పందాతో పుట్టిన పార్టీ. అది ప్రత్యామ్నాయ రాజకీయాలను ఇస్తామని వాగ్దానం చేస్తున్నది. ప్రత్యామ్నాయ రాజకీయాలు అరాచకాన్ని సృష్టిస్తాయని ఇప్పుడు స్పష్టమవుతున్నది. దీనిని ఎ.ఎ.పి. నాయకులు ఒప్పుకొంటున్నారు. ఆందోళనకారులు నిస్సందేహంగా ఉన్నారు. లోక్పాల్ ఆందోళనలో సి.బి.ఐ. కేంద్ర ప్రభుత్వ పోలీసుగా కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉండకూడదని

వాదించారు. అదే వ్యక్తులు ఇప్పుడు ఢిల్లీ పోలీసులు ఎన్నుకోబడిన ప్రభుత్వం క్రిందనే ఉండాలని వాదిస్తున్నారు. వారి నాయకులు చేసే వ్యాఖ్యలలో సామరస్యం లోపించింది. ఆ పార్టీ సభ్యులు చట్టానికి మర్యాద లేని విధంగా ప్రవర్తించారు (ముఖ్యంగా మాలావియా నగర్ లో), రాజకీయ సాహసాలకు పాల్పడడం, తీవ్ర దురహంకారం, ప్రజా ప్రసంగాల్లో నమ్రత లేకపోవడం, ప్రముఖ సంస్థలపై గౌరవం లోపించడం వంటివి అది ప్రదర్శించింది. పోలీసులు వారి యూనిఫారం తీసేసి ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చింది. రెండు దశాబ్దాల క్రితం ఒక మతవాద వర్గం ప్రజాతంత్ర దినోత్సవంను బహిష్కరించాలని పిలుపును ఇచ్చింది. ఈ రోజు ఒక పార్టీ, ఏదైతే ఒక జాతీయ పార్టీగా ప్రబలనున్నదో, అది నిజానికి ప్రజాతంత్ర దినోత్సవాన్ని చెదరగొట్టేందుకు పూనుకొంటున్నది. దీని వ్యవహారం రాజ్యాంగ ప్రాముఖ్యతకు పట్టంకట్టే సిద్ధాంతానికి వ్యతిరేకం. జమ్మూ-కాశ్మీరు వేర్పాటువాదులు, ఛత్తీస్ గర్ కు చెందిన మావోయిస్టుల మద్దతుదారులు దాని సభ్యులుగా ఉన్నారు.

గత సంవత్సరం రాజ్య సభలో ఎవరో 'అరాచకుల సమాఖ్య' అనే పదాలు వాడినప్పుడు, ఇప్పుడు అమలులో ఉన్న చట్టాలకు విలువనివ్వని అరాచకులు, పూర్తి వ్యక్తిగతంగా వ్యవహరించేవారు ఒక సమాఖ్యగా ఎలా ఏర్పడుతారు అనే అనుమానం నాకు వచ్చింది. దానికి జవాబు ఇప్పుడు దొరికింది. ఢిల్లీ వీధుల్లో 'అరాచాకుల సమాఖ్య' ఇప్పుడు కనబడుతున్నది. అరాచకం ఏనాడూ ప్రత్యామ్నాయ రాజకీయం కాజాలదు.

✵✵✵✵✵